# ఆగని దందా !



మట్టి.. అక్రమార్కులకు కాసులు కురిపిస్తోంది. ఇక అడ్డదారిలో కొందరు ఇసుకను తోలుతుండగా.. మరికొందరు అసైన్డ్, పట్టా భూములను తవ్వేసి సొమ్ము చేసుకుంటున్నారు. నిబంధనలను తుంగలో తొక్కి యథేచ్ఛగా అక్రమంగా తోలకాలు చేస్తున్నారు. పట్టించుకునే వారే లేకపోవడంతో ప్రజా సంపద లూటీ అవుతుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

క్వారీలో అక్రమంగా మట్టిని తోడుతున్న పొక్లెయిన్



సత్తుపల్లి పోలీస్‌స్టేషన్‌లో పట్టుబడిన ఆంధ్రా ఇసుక లారీ (ఇన్‌సెట్) గంగారంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు

## అక్రమార్కులకు కాసుల వర్షం కురిపిస్తున్న ఎర్రమట్టి

- ట్రాక్టర్లు సీజ్ చేసినా వెనక్కి తగ్గని మాఫియా
- నిత్యం ఘర్షణలు, దాడులకు యత్నాలు
- పట్టించుకోని అధికారులు.. భయాందోళనలో ప్రజలు

**బోనకల్:** ప్రభుత్వం నిబంధనల మేరకు మట్టి తవ్వకాలు జరపడానికి గానూ ఒక క్యూబిక్ మీటరు మట్టి తరలిస్తే ప్రభుత్వానికి రూ.20 చెల్లించాలి. ట్రాక్టర్‌కు రెండు క్యూబిక్ మీటర్ల మట్టికి రూ.40 చెల్లించాల్సి ఉంటుంది. టిప్పర్లతో మట్టి తోలకాలు జరిపితే 12 క్యూబిక్ మీటర్లకు రూ.240 చెల్లించాల్సి ఉంటుంది.

**యథేచ్ఛగా రవాణా..**

బోనకల్ మండలంలో లక్ష్మీపురం రెవెన్యూ పరిధిలో ఎర్రమట్టి నిల్వలు ఉన్నాయి. తూతూ.. మంత్రంగా అనుమతులు తీసుకొని అక్రమంగా మట్టిని తోడేస్తున్నారు. పంటల ఆదాయం అంతంత మాత్రమే ఉండడంతో మట్టికి మంచి గిరాకీ ఏర్పడింది. దీనికి తోడు రోడ్లు, రైల్వే పనులు జరుగుతుండడంతో మట్టి బంగారమైంది. ఈ క్రమంలో రోజువారీ



పట్టుబడిన ఇసుక ట్రాక్టర్లు

వంద నుంచి 200 ట్రిప్పులు మట్టి తోలకాలు జరపడంతో.. దాదాపు రూ.48వేల చొప్పున రూ.14.40లక్షల వరకు ప్రభుత్వానికి చెల్లించాలి. ఈ చొప్పున చూస్తే ప్రభుత్వానికి భారీగానే గండి పడుతుంది.

**నిత్యం ఘర్షణలు.. దాడులు**

లక్ష్మీపురం ఎర్రమట్టి గుట్టల వ్యవహారం పుష్ప సినిమాను తలపించేలా అక్రమాలు జరుగుతున్నాయి. సరిహద్దు వివాదాలతో పాటు అక్రమ తవ్వకాలతో చింతకాని, బోనకల్ మండలాలకు చెందిన అక్రమార్కుల నడుమ దాడులు జరుగుతున్నాయి. పోలీస్ స్టేషన్లో పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నారు. రాత్రింబవళ్లు అధిక లోడుతో ఉన్న టిప్పర్లు అతివేగంగా రోడ్లపై తిరుగుతుండడంతో రోడ్లు దెబ్బతినడంతో పాటు ప్రజలు నిద్ర లేని రాత్రులు గడపాల్సి వస్తుంది. ఇదేంటని ప్రశ్నిస్తే.. దాడులకు పాల్పడుతున్నారు. అక్రమ కేసులు పెట్టడానికికూడా వెనకాడడం లేదు. పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### అనుమతులు తీసుకోవాలి..



మట్టి అక్రమ తోలకాలపై పర్యవేక్షణ జరుపుతాం. ఎర్రమట్టి తోలకాలకు సంబంధించి తనిఖీలు చేసి పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. తప్పకుండా అనుమతులను తీసుకోవాలి.

– ఎ.పున్నం చందర్, తహసీల్దార్

### వాహనాలను సీజ్‌చేస్తాం..



అనుమతులు లేకుండా మట్టి తోలకాలు జరిపితే.. కేసు నమోదు చేసి, వాహనాలను సీజ్ చేస్తాం. మట్టి తోలకాల విషయంలో భూ వివాదాలకు సంబంధించి ఫిర్యాదులు వస్తున్నాయి.

– మధుబాబు, ఎస్సై, బోనకల్

## సరిహద్దు దాటుతున్న ఆంధ్రా ఇసుక

- ఆర్డర్లపై డోర్ డెలివరీ..
- చెక్‌పోస్టులు పెట్టినా ఆగని అక్రమార్కులు

**సత్తుపల్లి:** 'ఆంధ్రా ఇసుక అక్రమ రవాణాపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్నా.. నిలుపుదల చేయటం సాధ్యం కావటం లేదు..' సత్తుపల్లి ప్రాంతం ఆంధ్రాకు సరిహద్దులో ఉండటంతో ఇసుక అక్రమ రవాణాకు వరంగా మారుతున్నాయి. ఒక్కో లారీకి రూ.40వేల వరకు ఖర్చులు పోను మిగులుతుండటంతో అక్రమార్కులు తెగబడుతున్నారు. ఆంధ్రాలో ఇసుక టన్నుకు రూ.150, ఖర్చులకు రూ.50, డీజిల్ రూ.10వేలు కలుపుకొని రూ.20వేలకే ఇసుక వచ్చేస్తుంది. అదే ఇసుక సత్తుపల్లిలో విక్రయిస్తే టన్నుకు రూ.13 వందలు పడుతుండటంతో యర్రగుంటపల్లి, సత్తుపల్లికి చెందిన ఇద్దరు మాఫియాగా ఏర్పడి ఇసుక దందాను నడిపిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేవలం ఐదారు కిలోమీటర్ల దూరంలోనే సరిహద్దు ఉండటంతో ఇసుక అక్రమ రవాణా విచ్చలవిడిగా చేసేందుకు ఆస్కారం వస్తోంది. తెలంగాణ ప్రాంతంలో లభించే గోదావరి ఇసుక కంటే ఆంధ్రా ప్రాంతంలో లభించే గోదావరి - ఇసుకకు మంచి డిమాండ్‌ఉంటుంది. ఇదే అక్రమార్కులకు వరంగా మారుతుంది.

**అర్ధరాత్రి డోర్ డెలివరీ..**

ఆంధ్రా ప్రాంతం నుంచి సరిహద్దుల్లో ఇసుక లారీలను ఎవరికీ కన్పించకుండా నిలుపుదల చేసి అర్ధరాత్రి సమయాల్లో ఆర్డర్లపై డోర్ డెలివరీ చేస్తున్నారు. రోజుకు ఆరు నుంచి పది లారీల ఇసుక సత్తుపల్లి పట్టణానికి చేరుతుందనే సమాచారం. నలుగురు వ్యక్తులు ముఠాగా ఏర్పడి ఈ దందాను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. దీని కోసం ఆంధ్రా రిజిస్ట్రేషన్ ఉన్న టిప్పర్లు, లారీలను వినియోగిస్తున్నట్లు సమాచారం.

**నిఘా పెట్టినా..?**

ఇసుక అక్రమ రవాణాపై పోలీసులు నిఘా పెట్టినా కన్నుగప్పి సత్తుపల్లికి ఇసుక ఇతరేతర మార్గాల్లో చేరిపోతుంది. ఒకదారి ఎర్రగుంటపాడు, శీతానగరం, మేడిశెట్టివారిపాలెం మీదుగా.. రెండోది రాఘవాపురం, దుద్దేపూడి, కందుకూరు మీదుగా సత్తుపల్లికి వచ్చేస్తుంది. గంగారం రింగ్‌సెంటర్‌లో ఫిబ్రవరి నెలలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు చెక్‌పోస్టును కూడా ఏర్పాటు చేసినా ఫలితం కనిపించడం లేదు. రెండురోజుల క్రితం నిఘా అధికారులు వలపన్ని ఆంధ్రాకు చెందిన ఇసుక లారీని పట్టుకొని సీజ్ చేశారు.

## క్లుప్తంగా

### ఉచిత వైద్యశిబిరం విజయవంతం



గుబ్బగుర్తిలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి

**కొణిజర్ల:** మండలంలోని గుబ్బగుర్తిలో సూర్యోదయ సామాజిక సేవా సంఘం వారి సహకారంతో ఖమ్మం సురక్ష ఆస్పత్రి వారిచే ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. సురక్ష వైద్యశాల కన్సల్టెంట్ ఫిజీషియన్ డాక్టర్ రుద్ర గౌతమ్, నరేష్, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ తక్కెళ్లపల్లి వరుణ్, ప్రసూతి సంతాన సాఫల్య వైద్యురాలు డాక్టర్ గ్రీష్మ, ఈఎన్‌టీ వైద్యుడు డాక్టర్ అప్పిరెడ్డి, భరత్ కుమార్‌లు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రమేష్, భిక్షం, జానీమియా, శాంతకుమార్, భాస్కర్, సునీల్‌కుమార్, మురళి, సైదేశ్వరరావు, వెంకటేశ్వర్లు, వెంకటనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

### సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ



తూటికుంట్లలో చెక్కులు పంపిణీ చేస్తున్న ఉమ్మినేని కృష్ణ

**బోనకల్:** మండలంలోని లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆదివారం తూటికుంట్ల గ్రామంలో టెలికమ్ అడ్వయిజరీ కమిటీ సభ్యుడు ఉమ్మినేని కృష్ణ అందించారు. ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రామసహాయం రఘురామిరెడ్డి సిఫారస్‌మేరకు పలు గ్రామాలకు చెందిన 23మందికి మంజూరైన రూ.6,93,500 చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో ఆత్మాకమిటీ డైరెక్టర్ లక్ష్మీనర్సయ్య, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ నారాయణ, రాంబాబు, సురేష్, మురళి, కృష్ణ, ఎలియేలు, చిలకా శివ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు

**కల్లూరురూరల్:** కల్లూరు మండలంలోని పెద్ద కోరుకొండి, చిన్నకోరుకొండి, ఎర్రబోయినపల్లి, తాళ్లూరు, వెంకటాపురం తదితర గ్రామాల చర్చిల్లో క్రైస్తవులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పోప్ ఫ్రాన్సిస్ ఆత్మకు శాంతి కలగాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మత గురువులు జోజిబాబు బోధిస్తూ అట్టడుగు వర్గాల కోసం నిరంతరం తపించి ప్రజా పోప్‌గా అందరి మన్ననలు పొందారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపదేశకులు, కన్యస్త్రీలు, సంఘస్తులు పాల్గొన్నారు.

### బాల్యం నుంచే మానవతా విలువలు



జ్యోతిప్రజ్వలన చేస్తున్న ఎంఈఓ రాజేశ్వరరావు

**సత్తుపల్లిటౌన్:** బాల వికాస్ కార్యక్రమం ద్వారా బాల్యం నుంచే పిల్లల్లో మానవతా విలువలు పెంపొందించడం అభినందనీయమని సత్తుపల్లి ఎంఈఓ నక్కా రాజేశ్వరరావు అన్నారు. స్థానిక సత్యసాయి సేవా సమితి ప్రశాంతి నిలయంలో సాయిశత జయంతి ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం శైలకుమారి, ఉషారాణి, తనూజ, చీకటి వెంకటరామారావు, సాయిభక్తులు పాల్గొన్నారు.

### భద్రు మృతి బాధాకరం



భద్రు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మత్స్యసహకార సంఘం నాయకులు

**కారేపల్లి:** సింగరేణి మండలం దుబ్బతండా మత్స్యసహకార సంఘం 2011 నుంచి అమరజీవి భద్రు కృషితో అభివృద్ధి పథంలో నడుస్తుందని సీపీఎం మండల కార్యదర్శి కె.నరేందర్ అన్నారు. ఆదివారం దుబ్బతండా గ్రామంలో.. మత్స్య సొసైటీ అధ్యక్షుడు గుగులోత్ వీరు అధ్యక్షతన నిర్వహించిన భద్రు సంస్మరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అందరితో కలివిడిగా ఉండే భద్రు ఈ నెల 24న మృతి చెందడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో మత్స్య సహకార సంఘం ఉపాధ్యక్షుడు బాన్‌సింగ్, ప్రధాన కార్యదర్శి హనుమా, సభ్యులు లక్ష్మణ్, బాలాజీ, పాల్తియా లాలు, రమేష్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కొణిజర్ల: తనికెళ్ల ఉన్నత పాఠశాలలో అలనాటి గురువులతో పూర్వ విద్యార్థులు



కారేపల్లి: శాంతినగర్ ఆశ్రమ పాఠశాలలో..

- **మధిర:** మధిర భరత్ టెక్నో స్కూల్‌లో పదో తరగతి చదువుకున్న 1999–2000 బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 25ఏళ్ల తర్వాత అందరూ ఒకేచోట కలుసుకుని ఒకరినొకరు పలకరించుకున్నారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేసి ఆటాపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా భరత్ విద్యా సంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి, విద్యాలత, ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, వెంకట్రామి రెడ్డి, బ్రహ్మారెడ్డి, కరీముల్లా, నాగార్జున, నర్సింహారావు లను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నరేష్, పరమేశ్వర్, ఫణీంద్ర, రమేష్, స్వాతి, షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.
- **ఎర్రుపాలెం:** మండలకేంద్రంలోని ప్రజ్ఞ విద్యానికేతన్ పాఠశాల 2005–06 విద్యా సంవత్సర పదో తరగతి విద్యార్థులు ఆదివారం జమలాపురంలోని శ్రీవేంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో ఉన్నం రామకృష్ణ, ఎస్‌కె షబీర్, ఎం.మహేష్ తదితరులు పాల్గొన్నారు.
- **కొణిజర్ల:** మండలంలోని తనికెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పది చదివిన 2000 బ్యాచ్ విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి అలనాటి ఉపాధ్యాయులు విజయశ్రీ, కె.విష్ణుమూర్తిలను ఘనంగా సత్కరించారు.
- **కారేపల్లి:** మండలంలోని శాంతినగర్ ఆశ్రమ పాఠశాలలో పది చదివిన 2005 బ్యాచ్ విద్యార్థులు.. అదే పాఠశాలలో ఆత్మీయ సమ్మేళన వేడుకను నిర్వహించారు. వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులు ముత్తయ్య, అంజయ్య, పూర్ణ చందర్‌రావు, జవ్వాజి రమేష్, రామారావు లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పృథ్వీ, వెంకటరమణ, రమేష్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



మధిర: అలనాటి ఉపాధ్యాయులతో విద్యార్థులు



ఎర్రుపాలెం: జమలాపురంలో..

## పార్టీ బలోపేతం కావాలి



ఏన్కూరు: మాట్లాడుతున్న నరేష్‌బాబు

**ఏన్కూరు:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బూత్‌స్థాయి నుంచే భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడానికి కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బండారు నరేష్‌బాబు అన్నారు. ఆదివారం ఏన్కూరులో బీజేపీ మండలాధ్యక్షుడు నల్లబోతుల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో బూత్ కమిటీల నిర్మాణం పూర్తిచేసి ఈ నెల 30లోగా 45 మందితో మండల కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు కృష్ణ, దర్గయ్య, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి చర్చలు జరపాలి



నిరసన తెలుపుతున్న నాయకులు

**ముదిగొండ:** మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని సీపీఎం ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు మధు డిమాండ్ చేశారు. కర్రిగుట్టలపై పోలీసులను మోహరించి దాడులు చేయడాన్ని ఖండిస్తూ ముదిగొండలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్, డివిజన్ కార్యదర్శి బజ్జూరి వెంకట్రావిఎరెడ్డి, నాయకులు ఉమాశంకర్, గొర్రెపాటి రమేష్, సురేష్, సుదర్శన్‌లు పాల్గొన్నారు.

# ఉగ్రదాడి మృతులకు నివాళి



మధిర: ధర్నా నిర్వహిస్తున్న స్విమ్మర్స్ అసోసియేషన్ సభ్యులు



బోనకల్‌లో ఉగ్రవాద దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

- **మధిర:** పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ మధిర స్విమ్మర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడారు. బైక్ ర్యాలీ చెరువు ట్యాంక్ బండ్ నుంచి వైఎస్సార్ సర్కిల్, ఆత్కూర్ రింగ్ రోడ్డు, ఫ్లైఓవర్ బ్రిడ్జి, నందిగామ రోడ్డు, మెయిన్ రోడ్డు నుంచి తెలంగాణ తల్లి విగ్రహం వరకు కొనసాగింది. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు జంగా నర్సింహారెడ్డి, ప్రచార కార్యదర్శి లింగంపల్లి అప్పారావు, సభ్యులు సత్యనారాయణ, సాబిర, శ్రీనివాసరెడ్డి, షేక్ జాని, తదితరులు పాల్గొన్నారు.
- **బోనకల్:** విహారయాత్రకు వెళ్లిన వారిపై ఉగ్రవాదులు దాడి చేయటం అమానుషమని సీపీఎం మండల కార్యదర్శి కిలారు సురేష్ అన్నారు. ఆదివారం సీపీఎం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిరసన ర్యాలీ నిర్వహించి బోసుబొమ్మ సెంటర్లో ఉగ్రవాద దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు అప్పారావు, మురళి, నరేష్, సత్యనారాయణ, శ్రీను, వీరబాబు, అప్పాచారి, అజయ్‌కుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నాగులవంచలో రాస్తారోకో

**చింతకాని:** మండలంలోని నాగులవంచ గ్రామంలోని ఖమ్మం–బోనకల్ ప్రధాన రహదారిపై సీపీఎం ఆధ్వర్యంలో ప్రయాణికులు ఆదివారం రాస్తారోకో నిర్వహించారు. నాగులవంచ గ్రామంలోని వాగుపై ఖమ్మం–బోనకల్ ప్రధాన రహదారిపై నిర్మించిన వంతెన అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అప్రోచ్ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయకపోవటంతో రోడ్డుపై ప్రయాణ సమయంలో వాహనదారుల కళ్లల్లో దుమ్ము పడి ఎదురుగా వస్తున్న వాహనాలు కూడా కనిపించని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎదైనా ప్రమాదం జరిగితేగాని పట్టించుకోరా అంటూ అసహనం వ్యక్తం చేశారు. కనీసం రోడ్డు పనులు పూర్తయ్యే వరకైనా దుమ్ము లేవకుండా నీళ్లు చల్లాలని డిమాండ్ చేశారు. రోడ్డుపై ప్రయాణికులు రాస్తారోకో చేయడంతో రహదారికి ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. దీంతో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.



నాగులవంచలో రాస్తారోకో చేస్తున్న ప్రయాణికులు

# ముస్లింల కోసమే వక్ఫ్ చట్ట సవరణ

**సత్తుపల్లి:** దేశంలోని పేద ముస్లింలకు న్యాయం చేయడం కోసమే కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్ట సవరణ చేసిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు అన్నారు. సత్తుపల్లిలోని బీజేపీ నియోజకవర్గ కార్యాలయంలో ఆదివారం చట్ట సవరణపై ఆ పార్టీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావుతో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ప్రధాని మోదీ చిత్రపటానికి ముస్లిం మహిళలతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఈవీ రమేష్, రాజేష్, గుప్తా, విజయ్, రామప్ప, శ్రీను, ప్రభాకర్ రెడ్డి, నరసింహారావు, రామకృష్ణ, నాగులు, నరేష్, మధు, రాంబాబు, నాగస్వామి, శివ, ప్రసాద్ పాల్గొన్నారు.



మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ముస్లింలు, రామలింగేశ్వరరావు

# కార్మికుల సమస్యలపై పోరాడాలి

**మధిర/కొణిజర్ల:** కార్మికుల సమస్యల పరిష్కారానికై పోరాటాలకు సిద్ధంగా ఉండాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఎర్రా బాబు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బెజవాడ రవిబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం మధిర ఆర్టీసీ యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన సీపీఐ మండల కౌన్సిల్ సమావేశంలో, కొణిజర్లలోని తుమ్మలపల్లిలో బొడ్డుపల్లి కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన గ్రామశాఖ మహాసభలో వారు పాల్గొని మాట్లాడారు. కార్మికులు, పేదల పక్షాన పోరాడేది ఎర్రజెండానేనని తెలిపారు.

మేడే సందర్భంగా అన్ని గ్రామాల్లో జెండాలను ఆవిష్కరించాలని, సదస్సులు, ర్యాలీలు నిర్వహించి చికాగో అమరవీరుల స్ఫూర్తిని ప్రజల్లో నింపాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ప్రకాశ్‌రావు, మండల కార్యదర్శి కొండలరావు, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి వెంకటేశ్వరరావు, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి రామానుజం, కొణిజర్లలో.. సీపీఐ జిల్లా నాయకులు పీవీ రావు, మాజీ ఎంపీటీసీ సైదులు, రాజా, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, వెంకన్న, సీతారాములు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



మధిర: మాట్లాడుతున్న రవిబాబు

# బీఆర్‌ఎస్ సభకు తరలిన కార్యకర్తలు

### మధిర నియోజకవర్గంలో..



ముదిగొండ: జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

**చింతకాని/ ఎర్రుపాలెం/ బోనకల్/ ముదిగొండ:** భారత రాష్ట్ర సమితి 25వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మధిర నియోజకవర్గ వ్యాప్తంగా ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం వరంగల్ సభకు చింతకాని, ఎర్రుపాలెం, బోనకల్, ముదిగొండ మండలాల నుంచి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ఆదివారం గ్రామాల్లో పార్టీ జెండా ఆవిష్కరించి కార్లలో, బస్సుల్లో బయలుదేరి వెళ్లారు. పలుచోట్ల నాయకులు పార్టీ జెండా ఊపి బస్సు ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమాలల్లో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, చేబ్రోల్ మల్లిఖార్జున్, ప్రధాన కార్యదర్శులు బొడ్డు వెంకట్రామయ్య, యన్నం శ్రీనివాసరెడ్డి, మోదుగు నాగేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ, ఎంపీటీసీలు కవిత, మల్లిఖార్జున్‌రెడ్డి, నాయకులు హనుమంతురావు, రమేష్, నర్సయ్య, కృష్ణారెడ్డి, హుస్సేన్, సంక్రాంతి కృష్ణారావు, శ్రీనివాసరావు, సాంబశివరావు, మస్తాన్‌వలీ, శ్రీను, కొండ, సుధాకర్, నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

### సత్తుపల్లి నియోజకవర్గంలో..



సత్తుపల్లి: సభకు వెళ్తున్న నాయకులు

**సత్తుపల్లి/తల్లాడ/కల్లూరు/కల్లూరురూరల్:** సత్తుపల్లి పట్టణం నుంచి, తల్లాడ మండలంలోని 27 గ్రామాల నుంచి, కల్లూరు, కల్లూరురూరల్ మండలాల నుంచి బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు భారీగా వరంగల్ సభకు తరలివెళ్లారు. అంతకు ముందు వాహనాల ర్యాలీని పలువురు నాయకులు పార్టీ జెండీ ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్ రెడ్డి, పాలెపు రామారావు, మాజీ జెడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, నాయకులు రఘు, కృష్ణ, రామకృష్ణ, లక్ష్మణరావు, వెంకటేశ్వరరావు, మువ్వా మురళి, డి.వెంకట్‌లాల్, గరిడేపల్లి వెంకటేశ్వర్‌రావు, షేక్ ఈసూబ్, కిషోర్‌రెడ్డి, నాగిరెడ్డి పాల్గొన్నారు.

### వైరా నియోజకవర్గంలో..



ర్యాలీ ప్రారంభిస్తున్న మాజీ జెడ్పీటీసీ కవిత

**కొణిజర్ల:** వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తిలో ఆదివారం నిర్వహించిన బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు కొణిజర్ల మండలం నుంచి కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. మండలంలోని పలు గ్రామాల నుంచి సుమారు 15 బస్సులు, ప్రైవేట్ వాహనాల్లో కార్యకర్తలు తరలివెళ్లారు. అంతకు ముందు ప్రతి గ్రామంలో జెండా పండుగ నిర్వహించి బీఆర్‌ఎస్ గులాబీ జెండా ఎగురవేశారు. మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ కార్యకర్తల తరలింపు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.